

# తొందరపాటు..తెలివి

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్

విష్ణురాజ్యాన్ని పరిపాలించే రఘునాథ గుప్తుడికి జనరంజకంగా సభ నిర్వహించడమంటే చాలా ఇష్టం. ఎప్పుడూ మెదడుకు మేత పెట్టే విషయా లకు ప్రాధాన్యమిస్తూ సమస్య లిచ్చి సమాధా నాలు రాబడు తుంటాడు.

ఒకరోజు తెలివిమీద సభలో చర్చ జరుగుతుండగా రాజోద్యోగి మాతంగుడు లేచి, "అయ్యా తెలివితేటలంటే మనిషి స్వచ్ఛమైన బంగారంలా చెలామణి అవుతాడు. అతణ్ణి అందరూ గౌరవిస్తారు. అతని మీద ఆధారపడిన వాళ్లందరూ ఆనందంగా ఉంటారు. అంతెందుకు మీ కొలువులో వివిధ స్థాయిల్లో ఉన్న ఉద్యోగులకు తెలివే కదా కారణం!" అన్నాడు.

మహారాజు అతని వంక ఆశ్చర్యంగా చూసి "భేష్... నువ్వు చెప్పింది నిజమే! తెలివిగలవాడు దేశాలన్నీ తిరిగి మన్ననలందగలడు. మనిషిలోని తెలివి ఆభరణంలా ప్రకాశిస్తుంది. అది అందర్నీ ఆకర్షిస్తుంది" అన్నాడు.

అప్పుడు ప్రధానమంత్రి పురుషోత్తముడు లేచి "అయ్యా! మీరు మన్నిస్తానంటే నాదో మనవి. మనిషికి

తెలివి ఉండాలి...నిజమే కాని, అది తొందరపాటు లేనిదై ఉండాలి. తొందరపాటు ఉన్నచోట తెలివితేటలు రాణించవు. తొందరపాటు కరిమబ్బులాంటిది. అది సూర్యుణ్ణి సైతం కప్పేస్తుంది" అన్నాడు.

"నువ్వు ఈ విషయాన్ని నిరూపించగలవా?" అన్నాడు మహారాజు.

"తప్పకుండా.. కాకపోతే సమయం వచ్చినప్పుడు... అంతదాకా వేచి వుండాలి" అన్నాడు.

ఇది జరిగిన కొంత కాలానికి..-

ఒకతను తనను తాన వర్తకుడిగా పరిచయం చేసుకుని 'అయ్యా నేను దేశ విదేశాలు తిరిగాను. ఎంతమంది మహిమాన్వితలును, సాధు పుంగవులను కలిశాను. అలా హిమాలయాల్లోకి వెళ్ళినప్పుడు.. ఒక యోగి నేను చేసిన సేవకు సంతృప్తి చెంది... నాకో పుష్పం ఇచ్చాడు. ఇవి చాలా అరుదయినది. దీనిని ఒకసారి వాసన చూసి మనసులో ఏ కోరిక కోరుకున్నా నెరవేరుతుంది. దీన్ని నేను ఎవరికీ ఇవ్వకూడదనుకున్నా.. కానీ నా ఇద్దరు కూతుళ్ళ వివాహ ముహూర్తాలు ఏకకాలంలో కుదిరాయి. డబ్బు కావాలి. వాళ్ల పెళ్లి అంగరంగ వైభవంగా చెయ్యాలి. అందుకని..."అని తన మూటలో వున్న బంగారు డిబ్బీని బైట పెట్టాడు.

'ఇది నిజమని నమ్మమంటారా?' అని సభలోని రాజవైద్యుడు అనుమానం వ్యక్తం చేశాడు.

అప్పుడు వర్తకుడు... 'నమ్మకం దైనికైనా పునాది. వినాయక వ్రత కల్పంలో శమంతకమణి ప్రతిరోజూ బంగారం ఇస్తుందని రాసిలేదా? మీరెవ్వరూ తీసుకోకపోతే మరో రాజ్యానికి వెళతాను" అన్నాడు.

అప్పుడు మహారాజు లేచి "నేను నమ్ముతున్నాను. నీకెంత కావాలో చెబితే కోశాగారంలోంచి తెప్పించి, దీన్ని సొంతం చేసుకుని, రాజ్యాన్ని ఏలోటూ లేకుండా సుభిక్షంగా పాలిస్తాను" అన్నాడు.

అప్పుడు ప్రధానమంత్రి లేచి "చూశారా మహారాజా.. అపూర్వ

మేధా సంపన్నులైన మీరు కూడా పప్పులో కాలేశారు. ఆ పుష్పానికి ఏ కోరికైనా తీర్చేశక్తి ఉంటే ఆ వర్తకుడు మీదాకా ఎందుకు రావటం? ఒక్కసారి ఆలోచించండి" అన్నాడు.

అప్పుడు మహారాజు నిదానపడి "నిజమే, ఏమాయ్యా, మాతోనే నీకు పరాచకాల... ఎవరక్కడ వెంటనే ఇతన్నీ కారాగారంలో బంధించండి" అన్నాడు ఆగ్రహావేశాలతో ఊగిపోతూ...

"క్షమించాలి మహారాజా.. ఆ వర్తకుడెవరో కారు నా కొడుకు" తెలివిని తొందరపాటు కమ్ముకుని తప్పుచేయిస్తుంది' అని ఇదే సభలో చాలాకాలం క్రితం చర్చించాను. అది ఇప్పుడు నిరూపించాను. మీ లాంటి మేధావి కూడా మాటలతో మోసపో యారు. కపట వ్యాపారాలు సాగేది ఇలానే.. మనమే అప్రమత్తంగా ఉండాలి" అన్నాడు.

సభయావత్తు మంత్రిగారికి చప్పట్లతో అభినందనలు తెలియజేసింది.

చిట్టికథ

## పెళ్ళికెళ్ళిన నక్క

పక్కఊర్లోని కుక్కది పెళ్ళి. దానికి నక్క బయలుదేరింది. సాయంత్రానికి వద్దాం అనుకుంది. పిల్లల్ని ఇంటి వద్దే వదిలేసింది. కొత్త చీర కట్టుకుని బయల్దేరింది.

"అవ్వా! అవ్వా! పిల్లల్ని కాస్త చూస్తుండు" అని పక్కింటి ఆవుకు చెప్పింది.

"సరేలే, వెళ్ళిరావే మనవరాలా" అంది ఆవు.

"పిన్నవ్వా! పిన్నవ్వా! పిల్లలు భద్రం. ఒక కన్నేసి ఉంచు" అని ఎదురింటి ఏనుగుకు చెప్పింది. "అలాగే వెళ్ళిరా కూతురా" అంది ఏనుగు.

"అక్కా! అక్కా!! పోయి వస్తానే, పిల్లలు జాగ్రత్త" అని చెప్పింది వెనకింటి ఎలుగుబంటికి. "పోయిరా చెల్లిలా" అంది ఎలుగుబంటి.

నక్క పెళ్ళికి వెళ్ళిపోయింది. అది అలాపోయిందో లేదో నక్క ఇంట్లో పులి దూరింది. దాని పిల్లల్ని నోట్లో పెట్టుకుంది.

పక్కింటి ఆవు, ఎదురింటి ఏనుగు, వెనకింటి ఎలుగుబంటి చూశాయి. లబోదిబో మన్నాయి. ఏమిలాభం, పులి నోట్లో పిల్లలు తిరిగివస్తాయా?